# దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలి





సత్తుపల్లి రూరల్ : కల్లంలో తడిచిన ధాన్యాన్ని ఆరబెడుతున్న కర్షకులు, వైరాటౌన్ : దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న నాయకులు

- **రైతు కంట కన్నీరు మిగిల్చిన తుపాన్**
- **యుద్ధప్రాతిపదికన నష్టం నమోదు చేయాలి**

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 7 : మండలంలోని గంగారం, పాకలగూడెం, బేతుపల్లి, రామానగరం, కాకర్లపల్లి గ్రామాల్లో వరదకారణంగా కల్లాలు, యార్డుల్లో ఆరబోసిన ధాన్యం నిల్వలు తడిచి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. గురువారం వర్షం తెరిపి నివ్వడంతో తడిచిన ధాన్యాన్ని ఆరబెట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. చేతికి వచ్చిన వరిపంట నీటిపాలైం దని, తీరని నష్టం జరిగిందని అన్నదాతలు వాపోయారు.

పెనుబల్లి, డిసెంబర్7 : తుఫాన్ రైతుల కంట కన్నీరు మిగి ల్చింది. భవన్నపాలెం గ్రామానికి చెందిన నల్లబోతుల చెన్నా రావు, చింతల శ్రీను అప్పుచేసి మరీ 12 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వరిపంట వేశారు. తుఫాన్ దాటికి పంట పూర్తిగా నీట మునిగింది. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని వారికి సహాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

కొణిజర్ల, డిసెంబర్ 7 : దెబ్బతిన్న పంటలను యుద్ధ ప్రాతి పదికన సర్వే జరిపి నష్టం నమోదు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మండ లంలోని లాలాపురం, పల్లిపాడు గ్రామాల్లో వర్షాలకు దెబ్బ తిన్న పంటలను రైతు సంఘం బృందం సభ్యులతో గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. వ్యవసాయ శాఖ సర్వే చేసి రైతులకు పరిహారం అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





పెనుబల్లి : తడిచిన ధాన్యాన్ని ట్రాక్టర్లలోకి ఎత్తుతున్న రైతులు, వైరాటౌన్ : వరి పంటను పరిశీలిస్తున్న నాయకులు

వైరాటౌన్, డిసెంబర్ 7 : తుఫాన్ వలన దెబ్బతిన్న అరటి తోటలకు ఎకరాకు లక్ష రూపాయలు పరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పండ్ల తోట లను తెలంగాణ రైతు సంఘం బృందం గురువారం పరిశీలిం చింది. కార్యక్రమంలో నాయకులు సుంకర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, నారికొండ అమరేంద్ర, యనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు. ఈదురు గాలు లతో కూడిన భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తు న్నారు. గురువారం వారు మాట్లాడుతూ రైతాంగం జాగ్రత్తలు పాటించి పంట నష్టాన్ని నివారించుకోవాలని అన్నారు.

## మంత్రి పొంగులేటికి అభినందనలు

కారేపల్లి, డిసెంబర్ 7 : తెలంగాణ రాష్ట్ర మంత్రిగా గురువారం ప్రమాణ స్వీకారం చేసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఆ పార్టీ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, షేక్ సైదులు, దుగ్గినేని శ్రీనివాసరావు, సురపరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, ఆదెర్ల స్రవంతి, అజ్మీర నరేశ్, ఇమ్మడి రమాదేవి, మండెపూడి సత్యనారాయణ, భాగం నాగే శ్వరరావు, తొగర శ్రీను తదితరులు కలిసి అభినందనలు తెలిపారు.

## మంత్రి తుమ్మలను కలిసిన నాయకులు

కల్లూరు, డిసెం బర్ 7 : కల్లూరుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు పసు మర్తి చందర్‌రావు క్రిసెంట్ ఫార్మసీ కంపెనీ జాని మియా, నల్లమల వెంకటేశ్వరరావు తో కలిసి హైదరా బాద్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావును గురు వారం మర్యాద పూర్వకంగా కలి శారు. జిల్లా మంత్రిగా ఎన్నికైనందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా కల్లూరు వస్తానని తుమ్మల చెప్పారని అన్నారు.



మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన నాయకులు నల్లమల, చందర్‌రావు

## కుంగిన బ్రిడ్జిని పరిశీలించిన అధికారి

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 7: పాత కొత్తగూడెం నుంచి పెను బల్లి పంచాయతీకి వెళ్లే దారిలో ఉన్న బ్రిడ్జి తుపాన్ కారణంగా కుంగి పోయింది. దీంతో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి కౌన్సిలర్లతో కలిసి గురువారం ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలిం చారు. తాత్కాలిక మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగ కుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఫోన్‌లో కోరారు. కౌన్సి లర్లు పరమేశ్ యాదవ్, ధర్మరాజు, బండి నరసింహ, రుక్మాంగదర్ బండారి, ఎంఏ రజాక్, యూసుఫ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## 'అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు'

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 7: తుపాన్ కారణంగా రెండు రోజులుగా పట్టణంలో కురిసిన భారీ వర్షాలతో అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు నిర్వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ కమిష నర్ రఘు సూచించారు. మున్సిపల్ అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్ని కల నిర్వహణలో అవాంతరాలు తలెత్తకుండా సమన్వయంతో పనిచేసిన సిబ్బందిని అభినందించారు. ఎన్నికల కోడ్ వల్ల నిలిపివేసిన పనులన్నీ వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డీఈ రవి తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఏడీఏ

పాల్వంచ రూరల్; డిసెంబర్ 7: తుపాన్ కార ణంగా మండలంలో దెబ్బతిన్న పంటలను ఏడీఏ కరు ణశ్రీ, ఇతర వ్యవసాయశాఖ అధికారులు గురువారం పరిశీలించారు. మండలంలోని కోడిపుంజులవాగు, రంగాపురం గ్రామాల్లో నీట మునిగిన, వరదలకు కట్టుకపోయిన వరి, మిర్చి సహా ఇతర పంటలు పరి శీలించి రైతులతో మాట్లాడారు. అలాగే, దంతెలబోర, సంగం, నాగారం, నారాయణరావుపేట తదితర ప్రాంతాల్లోని పొలాలను ఏఈవో విజయభాను సంద ర్శించి పంటల పరిస్థితి గురించి రైతులను అడిగి తెలు సుకున్నారు. కోడి పుంజలవాగు గ్రామంలో రైతులతో ఏడీఏ కరుణశ్రీ మాట్లాడుతూ.. తడిసిన వరి ధాన్యం మొలకలు రాకుండా ఉండేందుకు ఉప్పు ద్రావణాన్ని చల్లాలని, వర్షపు నీరు బయటికి పోయేలా కాలువలు తీయాలని, నేలవా లిన మిర్చి మొక్కలకు కర్రలు కట్టాలని సూచించారు. సర్పంచ్‌లు సాధు, మాలోతు హరి తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ కరుణశ్రీ

## పొలాల్లో ధాన్యం.. ఆందోళనలో రైతాంగం..

పర్ణశాల, డిసెంబర్ 7: తుపాన్ వల్ల కురిసిన అకాల వర్షాలతో పంటలు వేసిన రైతులు తీవ్రంగా ఆందోళన చెందు తున్నారు. దుమ్ముగూడెం మండలంలోని రైతులు సుమారు 18 వేల ఎక రాల్లో పత్తి పంటను సాగు చేశారు. ఇప్పటికే సరైన దిగుబడి లేక దిగులుతో ఉన్న రైతులను తుపాన్ మరింత ఆందోళనలోకి నెట్టింది. అలాగే, మండ లంలో 21 వేల ఎకరాల్లో వరి సాగు చేయగా.. సుమారు 8 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. రైతులు వరి కోతలు కోసి పొలాల్లోనే ధాన్యాన్ని ఉంచారు. ఇంతలోనే వర్షం రావడంతో అక్కడి ధాన్యం రాశులన్నీ తడిసి పోయాయి. మరికొన్ని చోట్ల వడ్లు కొట్టుకపో యాయి. కూరగాయలు, మిర్చి రైతులకు సైతం భారీ నష్టం వాటిల్లింది.



వరద నీటిలో ఉన్న వరి పంట

## గ్రామాల్లో వైద్యశిబిరాల ఏర్పాటు



గ్రామస్తులకు పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి

కారేపల్లి, డిసెంబర్ 7 : బల్లునగర్‌తండా, బీక్యాతండా, వెంకిట్యాతండా, గిద్దెవారిగూడెం గ్రామాల్లో బీక్యాతండా పల్లె దవఖాన ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు.పల్లెదవాఖాన వైద్యాధికారి బి.హిమబిందు గ్రామస్తు లకు వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ వీధులను పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరుపుకోవాల న్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఉండం రాధ, విజయకు మారి, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోటమైసమ్మ తల్లికి ఆభరణం వితరణ



ఆలయ చైర్మన్‌కు ఆభరణాన్ని అందిస్తున్న దాతలు

కారేపల్లి, డిసెంబర్ 7 : మండల పరిధిలోని ఉసిరికాయల పల్లి కోటమైసమ్మ అమ్మవారికి మహబూబాబాద్ జిల్లా ముల్క నూర్ గ్రామానికి చెందిన కడియాల భారతి గురువారం రూ. 1.25 లక్షల విలువైన బంగారు కంఠాభరణాన్ని ఆలయ చైర్మన్ పర్సాపట్టాభి రామారావుకు వితరణగా అందించారు. కార్య క్రమంలో దేవాదాయశాఖ అధికారి కొండకింది వేణుగోపాలా చార్యులు, అర్చకుడు కొత్తలంక కైలాస శర్మ, సిబ్బంది మూడు మోహన్‌చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలకు నిఖిత

తల్లాడ, డిసెంబర్ 7 : నల్గొండలో ఇండోర్‌స్టే డియంలో ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు జరిగిన తెలంగాణ రాష్ట్ర స్కూల్ గ్రేమ్స్ కరాటే పోటీల్లో అండర్-17 బాలికల విభాగంలో బాలభారతి విద్యాల యానికి చెందిన కటిక నిఖిత రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సాధించి జాతీయస్థా యికు ఎంపికైంది. నిఖితను ఎంఈవో దామోదరప్రసాద్, కేఏ స్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, కరాటే మాస్టర్ బాబురావు, ఉపాధ్యాయులు అభినందించారు.



కరాటే పోటీకి ఎంపికైన నిఖిత

## టీచర్‌కు ఆర్థిక సాయం

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 7 : క్యాన్సర్ వ్యాధితో బాధప డుతున్న విజయలక్ష్మి టాలెంట్ పాఠశాలలో ఉపాధ్యాయురా లిగా పనిచేస్తున్నారు. ఆమెకు క్యాన్సర్ ఉందని నిర్ధారణ కావ డంతో పాఠశాల కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి రూ.76,500 సేకరించి బాధిత టీచర్ విజయలక్ష్మికి గురు వారం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



టీచర్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న విద్యార్థులు